BHARATH SAMACHAR DIGITAL

13, అక్టోబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

సంగారెడ్డిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం: కలెక్టర్



భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి: పల్స్ పోలియో చుక్కల మందు వేసే మొదటి రోజు కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రకటించారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లల్లో 97.11% మందికి (సుమారు 1,86,147 మందికి) చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో 4వేల మందికి పైగా వైద్య, అంగన్వాడీ, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో స్టాక్ లేదన్న ప్రచారంలో వాస్తవం లేదని కలెక్టర్ ఖండించారు. అంచనా కంటే 1500 డోసులు అధికంగా సరఫరా చేసినట్లు తెలిపారు. సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి 100% లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు.

మరిన్ని కథనాలు

- మానవత్వం చాటుకున్న MDR ఫౌండేషన్

© 2025 Bharath Samachar